గణ నాయక అష్టకమ్

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ గణనాయకాష్టకమ్ - భావార్థముతో -

01. ఏకదంతం మహాకాయం తప్తకాంచన సన్నిభమ్।
లంబోదరం విశాలాక్షం వందేఽహం గణనాయకమ్॥

ఏకదంతము కలిగినవాడు, పెద్ద శరీరము కలవాడు, మలచబడిన స్వర్ణరూపుడు, పెద్దదైన ఉదరము కలవాడు, విశాలమైన నేత్రములు కలవాడు, శివ గణములకు నాయకుడైన శ్రీ మహా గణపతిని ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

02. మౌంజీ కృష్ణాజినధరం నాగయజ్ఞోపవీతినమ్।
బాలేందు(సుకలా)శకలం మౌళౌ వందేఽహం గణనాయకమ్॥

ముంజ గరిక, జింక చర్మముతో అలంకరించబడిన నడికట్టు కలిగి, నాగ యజ్ఞోపవీతం ధరించి, బాలచంద్రుని శిరసున ధరించినవాడు, అయిన గణనాయకునికి నమస్కరిస్తున్నాను.

- - - === - - -

03. చిత్రరత్న విచిత్రాంగ చిత్రమాలా విభూషితమ్।
కామరూపధరం దేవం వందేఽహం గణనాయకమ్॥

చిత్ర విచిత్రమైన, ప్రకాశవంతమైన ఆభరణములచే ప్రకాశించు వాడు, వివిధ వర్ణముల పుష్పమాలలను ధరించినవాడు, ప్రకాశవంతమైన, స్పష్టమైన స్వరూపము కలవాడు అయిన గణనాయకునికి నమస్కరిస్తున్నాను.

- - - === - - -

04. గజవక్త్రం సురశ్రేష్ఠం కర్ణచామరభూషితమ్।

పాశాంకుశధరం దేవం వందేఽహం గణనాయకమ్॥

గజ ముఖము కలిగినవాడు, దేవతలందరిలో శ్రేష్టుడు, చాటలవంటి చెవులు కలవాడు, పాశమును అంకుశమును ధరించినవాడు, అయిన శ్రీ మహా గణేశునికి నమస్కరిస్తున్నాను.

--- === ---

05. మూషకోత్తమమారుహ్య దేవాసుర మహాహవే।
యోద్ధుకామం మహావీర్యం వందేఽహం గణనాయకమ్॥

మహా మూషికమును అధిరోహించినవాడు, దేవతల చేత, అసురుల చేత ఆరాధించబడేవాడు, మహాయోధుడు, మహా వీరుడు అయిన శ్రీ మహాగణాధిపతిని ప్రార్థిస్తున్నాను.

--- === ---

06. యక్షకిన్నరగంధర్వ సిద్ధ విద్యాధరైస్సదా।
స్తూయమానం మహాబాహుం వందేఽహం గణనాయకమ్॥

అందరిలోనూ అధికుడై, యక్షులు, కిన్నరలు, గంధర్వులు, సిద్ధులు, విద్యాధరులు మొదలైన వారిచే ఆరాధింపబడే శ్రీ మహా గణనాయకునికి నమస్కరిస్తున్నాను.

--- === ---

07. అంబికా హృదయానందం మాతృభిఃపరివేష్టితమ్।
భక్తప్రియం మదోన్మత్తం వందేఽహం గణనాయకమ్॥

తల్లియైన అంబికా దేవికి ఆనందమును కలిగించే వాడు, తల్లి ఒడిలో ఆమె పర్యవేక్షణలో ఉండువాడు, భక్తుల పట్ల ఇష్టుడు, మదోన్మత్తులకు అయిష్టుడు అయిన శ్రీ మహా గణనాయకునికి నమస్కరిస్తున్నాను.

Kiron Type Institute

- - - === - - -

08. సర్వ విఘ్నకరం దేవం సర్వవిఘ్న వివర్జితమ్।
సర్వసిద్ధిప్రదాతారం వందేఽహం గణనాయకమ్॥

సకల విఘ్నములను తొలగించువాడు, సకల విఘ్నములను వివర్జించువాడు, సకల అభీష్టములను నెరవేర్చువాడు, అయిన శ్రీ మహా గణనాయకునికి నమస్కరిస్తున్నాను.

- - - === - - -

09. గణాష్టకమిదం పుణ్యం యః పఠేత్సతతం నరః।
సిద్ధ్యంతి సర్వకార్యాణి విద్యావాన్ ధనవాన్ భవేత్॥

ఈ గణనాయక అష్టకమును అకుంఠిత భక్తితో ఎవరు స్మరిస్తారో, వారి సమస్త కార్యములు నెరవేరి, వారు విద్యావంతులు ధనవంతులుగా వర్ధిల్లుతారు.

- - - === - - -

- - ఇతి " శ్రీ గణనాయకాష్టకం " సంపూర్ణమ్ - -

- - - === - - -

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)